RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, మే 25, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 36 | పేజీలు: 8 | వెల : రూ.1

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం



జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం

రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల

పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



# గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు

## తెలంగాణ కేబినెట్ ఆమోదం

### కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు.. రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గం భేటీ

### తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు కేబినెట్ పచ్చజెండా

గోదావరి పుష్కరాల కోసం రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సంబంధిత పనుల కోసం నిధుల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని కేబినెట్ నిర్ణయించింది. అసోం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్ స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది.



## ఉచిత విద్యుత్ రద్దుకే వ్యవసాయ మోటార్లకు మీటర్లు..

### కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం కుట్రేనన్న కేటీఆర్

ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయడానికే ఈ నిర్ణయమని ఆరోపణ

మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రీపెయిడ్ మీటర్లు పెడతారని వ్యాఖ్య

గతంలో కేసీఆర్ ఒప్పుకోని పనిని కాంగ్రెస్ చేస్తోందని విమర్శ

తెలంగాణలో రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయాలనే ఏకైక ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రీపెయిడ్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో వ్యవసాయ కనెక్షన్లతో పాటు అన్ని గృహ కనెక్షన్లకూ ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాబోయే మూడు నెలల్లో

(మిగతా 2వ పేజీలో)

## మే 30న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి: మల్లు రవి




పార్టీ క్యాడర్ అంతా కలిసి పనిచేయాలన్న మల్లు రవి

ప్రస్తుతం ఎమ్మెల్యే యశస్విని విదేశాల్లో ఉన్నారని వెల్లడి

ఇరు వర్గాల మధ్య సమస్యలను పరిష్కరిస్తామన్న రవి

## తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం... ముగ్గురి మృతి




ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం

ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం

సత్యవరంలో కొబ్బరిచెట్టు నేలకూలి ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కూలీలు




# తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం... ముగ్గురి మృతి

**ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం**

**ఏపీలోని అనకాపల్లి, కాకినాడ,**
**తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం**


**సత్యవరంలో కొబ్బరిచెట్లు నేలకూలి ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కూలీలు**




గత కొన్నిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే శనివారం తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు గాలి, వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసలపాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, డొంకాడ, చినదొడ్డిగల్లు, కాగిత జాతీయ. రహదారి వంటి గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్లు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడి ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గాలుల ప్రభావంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మామిడి, అరటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో భారీ ఈదురుగాలులకు తలుపులమ్మ తల్లి లోవ ఆలయ మార్గంలో కారుపై చెట్లు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు. మరోవైపు, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు ఒక గొర్రెల కాపరి మృతి చెందాడు. అచ్చంపేటలో భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయింది.

# తిరుమలలో బాట గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లు... దర్శనానికి 30 గంటలు

**తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ**
**శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 30 గంటల సమయం**
**బాట గంగమ్మ ఆలయం వరకు చేరిన క్యూలైన్లు**
**నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు**
**నిన్న శనివారం 97 వేల మందికి పైగా స్వామివారి దర్శనం**



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో విపరీతమైన రద్దీ నెలకొంది. శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండి పోయాయి. దీంతో క్యూలైన్లు బయటకు ఏకంగా బాట గంగమ్మ ఆలయం వరకు పొడ గించారు. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 30 గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు, వారాంతం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు. రద్దీ తీవ్రతకు అనుగుణంగా టీటీడీ అధికారులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్న వారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. టీటీడీ గణాంకాల ప్రకారం, నిన్న మే 23వ తేదీ శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 97,561 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 57,780 మంది యాత్రికులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజున శ్రీవారి హుండీకి 3.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

# రేవంత్‌కు మోదీ ఆఫర్.. భవిష్యత్తులో రేవంత్ పశ్చాత్తాపపడొచ్చు: ధర్మపురి అర్వింద్

సువేందు అధికారి, షిండేకు ఇచ్చినట్టుగా
రేవంత్ కు మోదీ ఆఫర్ ఇచ్చి ఉండొచ్చన్న అర్వింద్

ఆఫర్ తిరస్కరించినందుకు
భవిష్యత్తులో రేవంత్ పాశ్చాత్తాప పడొచ్చని వ్యాఖ్య

భగీరథ్ పై పోక్సో కేసు వెనుక తన
హస్తం ఉందన్న ప్రచారాన్ని ఖండించిన అర్వింద్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆఫర్ ఇస్తే ఎవరూ కాదనలేరని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా మోదీ ఒక ఛాన్స్ ఇచ్చారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. గతంలో పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి, మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండేలకు ఇచ్చిన తరహాలోనే రేవంత్‌రెడ్డికి కూడా మోదీ ఆఫర్ ఇచ్చి ఉండవచ్చని, ఈ ప్రతిపాదనను తిరస్కరించినందుకు భవిష్యత్తులో రేవంత్ పశ్చాత్తాపపడాల్సి రావచ్చని వ్యాఖ్యానించారు. ఇక పార్టీ అంతర్గత వ్యవహారాలు, వివాదాలపై కూడా అరవింద్ ఓపెన్‌గా స్పందించారు. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో ఉన్న విభేదాలపై మాట్లాడుతూ.. పార్టీలో అభిప్రాయ భేదాలు సహజమని, అయితే తాను ఎవరిపైనా అధిష్ఠానానికి ఫిర్యాదులు చేయలేదన్నారు. అలాగే బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వెనుక తన హస్తం ఉందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, ఆ ఊహాగానాల్లో ఎలాంటి నిజం లేదన్నారు. పోక్సో కేసు నమోదైన తర్వాత తాను బండి సంజయ్ తో మాట్లాడలేదని చెప్పారు. గతంలో తానే రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలని కోరానని, అయితే కొత్తగా పార్టీలోకి రావడంతో అది కుదరదని అధిష్ఠానం తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా బీజేపీ అధికారంలోకి వస్తున్నా, తెలంగాణలో మాత్రం అధికారం చేరువలో కనిపించకపోవడానికి స్థానిక నాయకత్వ సమస్యలే కారణమని అర్వింద్ అంగీకరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ తరహాలో పెద్ద గ్రూప్ లీడర్లు లేకపోవడం తమ పార్టీకి ప్రధాన సమస్యగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో తాము అధికారంలోకి రాకపోవడం తమ పార్టీ తప్పేనని, ప్రజలు ఆ సమయంలో తమను కోరుకోలేదన్నది నిజమని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని సగం క్యాబినెట్‌లో క్వాలిటీ కాంగ్రెస్ లేదని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర పనిచేసేందుకు మంత్రులే ఇష్టపడటం లేదని అన్నారు.

# 2 వారాల్లో నాలుగోసారి.. మళ్లీ పెరిగిన పెట్రో ధరలు

దేశంలో మరోసారి భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
పశ్చిమాసియా ఉద్రిక్తతలతోనే ధరలు పెరుగుతున్నాయని వెల్లడి
చమురు కంపెనీల నష్టాలను పూడ్చుకునేందుకే ఈ పెంపు అని వివరణ



దేశవ్యాప్తంగా ఇంధన ధరలు మరోసారి భారీగా పెరిగాయి. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సోమవారం పెట్రోల్, డీజిల్ ధరలను సవరించాయి. తాజా పెంపుతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెరిగింది. గత రెండు వారాల్లో ఇంధన ధరలు పెరగడం ఇది నాలుగోసారి. ఈ పెరుగుదలతో దేశ రాజధానిలో లీటర్ పెట్రోల్ ధర రూ.102.12కు, డీజిల్ ధర రూ.95.20కు చేరింది. పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. కీలకమైన హర్మూజ్ జలసంధి మీదుగా రవాణాకు అంతరాయం కలగడంతో చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది. ఈ నష్టాలను పూడ్చుకునేందుకే చమురు సంస్థలు ధరలను పెంచక తప్పడం లేదని తెలుస్తోంది. ఈ పెంపునకు ముందు, సుమారు 76 రోజుల పాటు ధరలను స్థిరంగా ఉంచడం వల్ల చమురు కంపెనీలు రోజుకు దాదాపు రూ.1,000 కోట్ల నష్టాన్ని చవిచూశాయని అంచనా. ఈ పరిణామాలపై ఓఎన్‌జీసీ డైరెక్టర్ (ఎక్స్‌ప్లోరేషన్) సుష్మా రావత్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి కారణంగా ముడి చమురు ధరలు తీవ్రంగా హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని తెలిపారు. "ప్రభుత్వం 76 రోజుల పాటు ధరలు పెంచకుండా ప్రజలకు ఉపశమనం ఇచ్చింది. కానీ కంపెనీలకు ఇంత భారీ నష్టం వస్తుంటే ఎంతకాలం భరించగలరు?" అని ఆమె ప్రశ్నించారు. తాజా పెంపుతో ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలపై మరింత భారం పడనుంది. ముఖ్యంగా డీజిల్ ధరల పెరుగుదల రవాణా ఖర్చులను పెంచుతుంది. ఇది నిత్యావసర వస్తువుల ధరలపై నేరుగా ప్రభావం చూపుతుంది.

## మే 30న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి: మల్లు రవి

**పార్టీ క్యాడర్ అంతా కలిసి పనిచేయాలన్న మల్లు రవి**
**ప్రస్తుతం ఎమ్మెల్యే యశస్విని విదేశాల్లో ఉన్నారని వెల్లడి**
**ఇరు వర్గాల మధ్య సమస్యలను పరిష్కరిస్తామన్న రవి**

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన అంతర్గత విభేదాల పరిష్కారానికి అధిష్ఠానం రంగంలోకి దిగింది. పార్టీ బలోపేతం కోసం నేతలు, క్యాడర్ అంతా కలిసి పనిచేయాలని ఎంపీ, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిణామాలపై హైదరాబాద్‌లో స్థానిక నేతలతో భేటీ అయిన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ వివాదానికి సంబంధించి ఝాన్సీ రెడ్డి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారని, అయితే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రస్తుతం విదేశాల్లో ఉండటం వల్ల రాలేకపోయారని తెలిపారు. ఎమ్మెల్యే తిరిగొచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి మే 30వ తేదీన కమిటీ ముందుకు హాజరుకావాలని సూచించినట్లు మల్లు రవి పేర్కొన్నారు. పాలకుర్తిలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ స్థానిక నేతలు హరిప్రసాద్, కృష్ణ కిషోర్‌లపై ఎమ్మెల్యే వర్గం ఫిర్యాదు చేయగా.. మరోవైపు ఎమ్మెల్యే, ఝాన్సీ రెడ్డిలు క్యాడర్‌ను పట్టించుకోకుండా వేధిస్తున్నారంటూ కౌంటర్ ఫిర్యాదులు అందాయని ఆయన వివరించారు. ఇప్పటికే కిషోర్, హరిప్రసాద్‌లకు షోకాజ్ నోటీసులు ఇవ్వగా, వారు ఆధారాలతో సమాధానం ఇచ్చారన్నారు. ఈ సమస్యపై జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు స్థానిక నేతలతో కలిసి చర్చించి, ఇరు వర్గాల మధ్య సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని మల్లు రవి స్పష్టం చేశారు.

## ఉచిత విద్యుత్ రద్దుకే వ్యవసాయ మోటార్లకు మీటర్లు..

రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లలోని పాత మీటర్లను తొలగించి, వాటి స్థానంలో ఈ కొత్త ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేయాలని చూస్తున్నారని తెలిపారు. గతంలో ప్రధాని మోదీ ఎంత ఒత్తిడి తెచ్చినా, రూ. 30,000 కోట్ల రుణం నిలిపివేసినా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మీటర్లు పెట్టడానికి అంగీకరించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే మీటర్లు బిగించాలని నిర్ణయించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ రద్దు అవుతుందని, మోటార్లకు మీటర్లు వస్తాయని తాము హెచ్చరించిన విషయం ఇప్పుడు నిజమవుతోందని అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకముందే, ఇళ్లకు ప్రీపెయిడ్ మీటర్లు రాకముందే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అరాచకాలతో పాలన సాగిస్తోందని, ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం**
**రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల**
**పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

## రేపటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్ర: రఘునందన్‌రావు

**రైతులతో రాజకీయాలు చేయడం**
**రేవంత్‌కు అలవాటుగా మారిందన్న రఘునందన్ రావు**

**అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి**
**ప్రజలకు సీఎం తప్పుడు సమాచారం ఇస్తున్నారని విమర్శ**

**ప్రభుత్వ వైఫల్యాలపై నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామన్న బీజేపీ ఎంపీ**



రాష్ట్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రేపటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' పేరిట ప్రత్యేక యాత్రను చేపట్టబోతున్నట్లు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు. ఈ యాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులతో రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎనభై శాతం ధాన్యం కొనుగోలు ఎక్కడ జరిగిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి సీఎం ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయనకు నచ్చిన జిల్లాకు వెళ్లి క్షేత్రస్థాయిలో నేరుగా రైతులతో మాట్లాడితే, కొనుగోళ్లు ఎంతవరకు జరిగాయో అసలు నిజాలు తెలుస్తాయని హితవు పలికారు. ఈ రెండు రోజుల యాత్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల మీద తాము నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామని రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము రాజకీయాలు చేయాలనుకుంటే వేరేలా చేస్తామని, కానీ తమకు కావాల్సింది కేవలం అన్నదాతల సంక్షేమమేనని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.





# కొండాపూర్‌లో ఘనంగా ప్రారంభమైన శుభం గ్రాండ్ బంక్వెట్ హాల్స్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, మే 24 (వాయిస్ టుడే న్యూస్):లిలి కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లిలిశుభం గ్రాండ్ బంక్వెట్ హాల్స్‌లిలిను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు లిలివద్దిరాజు రవిచంద్రలిలి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి భవానీ ప్రసాద్, మాజీ ఐపీఎస్ అధికారి జే.డి. లక్ష్మీనారాయణ, ఐఆర్ఎస్ అధికారి ప్రదీప్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. "మన వాయిస్ గ్లోబల్ మీడియా" యజమానులు యల్లా వరప్రసాద్, మద్దిశెట్టి వెంకటేశ్వరరావు (ఎం.వి.రావు) ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన వద్దిరాజు రవిచంద్ర, కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన లిలిశ్రీశ్రీ బంక్వెట్ హాల్స్‌లిలి వినియోగదారుల మన్ననలు పొందడంతో వరప్రసాద్, ఎం.వి.రావులు తమ వ్యాపారాన్ని మరింత విస్తరించి కొండాపూర్‌లో లిలిశుభం గ్రాండ్ బంక్వెట్ హాల్స్‌లిలి ప్రారంభించడం అభినందనీయమన్నారు. డిజిటల్ మీడియా రంగంలో విజయవంతంగా కొనసాగుతున్న యాజమాన్యం ఆతిథ్య, నిర్మాణ రంగాల్లో కూడా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు యల్లా వరప్రసాద్, ఎం.వి.రావులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

## బస్తీ బాటతో బహదూర్‌పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో వెలుగులు

### వీధి లైట్లు ఏర్పాటు చేసిన అధికారులు



కుత్బుల్లాపూర్ మే 24(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు తెలుసుకోవడానికి బస్తీ బాట కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే అందులో భాగంగా వీధి లైట్స్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్ల గురించి అక్కడ ఉన్నటువంటి అనేక సమస్యలపై అధికారులతో మాట్లాడిన రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగు నూరి కిషోర్ రెడ్డి మొట్టమొదట కాలనీలో వీధి లైట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన చేయడం జరిగింది అధికారులు వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



## రక్తదానం...ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 24(వాయిస్ టుడే): జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ ఎన్సీఎల్ సువేల సుకేతన్ విల్లాస్ లో లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న వారికి, తలసేమియా బాధితులకు ఎంతగానో ఉపయోగపడే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ కొంపల్లి లైఫ్ స్పేసెస్ బృందానికి నా అభినందనలు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి అభినందిస్తూ ఎమ్మెల్యే ప్రశంసా పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రావు, ఉప్పల రమేష్, విశ్వనాధ రాజు, నరేందర్ రెడ్డి, మధు, లయన్స్ క్లబ్ కొంపల్లి లైవ్ స్పేసెస్ సభ్యులు చిల్లా రాము, పసుపులేటి కృష్ణమూర్తి, రాజేష్, విక్రమ్, హర హరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రత... ఆరోగ్య భరోసానిచ్చేది సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ



కుత్బుల్లాపూర్ మే 24(వాయిస్ టుడే ): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఈరోజు చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా సూరారం డివిజన్ కు చెందిన కె.ఎస్.ఎస్ ప్రఫుల్లా కుమారి కేరాఫ్ కె. జయప్రకాశ్ రావు రూ.50,000/-(యాభై వేల రూపాయలు) మంజూరు కాగా... సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధికి చెందిన చిక్క శ్వేత తండ్రి చిక్క శ్రీనివాసులుకు రూ.1,50,000/- (ఒక లక్షా యాభై వేల రూపాయలు) మంజూరు కాగా.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండి. సిద్దిక్ నాయకులు కోల శ్రీకాంత్ ముదిరాజ్, లక్ష్మణ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## వడ్డెర కార్పొరేషన్ నూతన చైర్మెన్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 24(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మంజుల్కర్ ఆధ్వర్యంలో గాజులరామారం లోని చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక నారాయణ ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక మాజీ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ సభను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన చైర్మన్ రేణుక నారాయణ శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ వారు వడ్డెర కులస్తుల అభివృద్ధికి మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులను కార్పొరేషన్ చైర్మన్ రేణుక శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ మరియు గోగుల సరిత, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరిబాబు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చుట్టూ, పక్క కాలనీల సమస్యలను సమన్వయంతో ఐక్యంగా పరిష్కరించుకుందాం

నాగారం, మే 24:-(వాయిస్ టుడే): చుట్టుపక్కల కాలనీల ప్రధాన పౌర, ప్రజా సమస్యలపై చర్చించేందుకు నాగారం, రాంపల్లి ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాలు ఎంఎంసి ఆధ్వర్యంలో ఆదివారం సాహితి హర హర కాలనీలో నిర్వహించిన సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో సాహితి హర హర కాలనీ అసోసియేషన్, ఎస్.ఎస్.ఆర్. లోటస్ కాలనీ అసోసియేషన్, శ్రీ మిత్ర ఎన్‌క్లేవ్ అసోసియేషన్, శివ సాయి ఎన్‌క్లేవ్ అసోసియేషన్, ఎలిఫెంట్ కాలనీ అసోసియేషన్, విజయ కాలనీ అసోసియేషన్, శ్రీ సాయి ఎన్‌క్లేవ్ అసోసియేషన్ ల కోఆర్డనేటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. నాగారం, రాంపల్లి, ఎం.ఎం.సి. లకు చెందిన వకులభరణం రామకృష్ణ కోఆర్డినేటర్, ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్. ప్రభు వర్ధన్ కోఆర్డినేటర్. ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు గోపాల్. ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దేవి వర ప్రసాద్, ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాజు పాల్గొన్నారు. కాగా ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో అయా కాలనీలలో డ్రైనేజీ, రోడ్లు, నీటి సరఫరా, వీధి దీపాలు




వంటి కీలక సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్లు, భూగర్భ మురుగునీటి పారుదల, ఆర్ఎంసి ప్లాంట్ల నుండి వెలువడే కాలుష్యం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సవివరంగా చర్చించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం మరియు చుట్టుపక్కల ఉన్న అన్ని కాలనీ సంఘాలను బలోపేతం చేయడం పట్ల బలమైన ఐక్యత, మెరుగైన సమన్వయం మరియు సామూహిక నిబద్ధతతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## ఆర్థిక సమస్యలతో మహిళా అదృశ్యం



మేడిపల్లి, (వాయిస్ టుడే), మే 24 : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచెర్లలో మహిళా అదృశ్యమైన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంగిచర్ల ప్రాంతానికి చెందిన భూక్య తిరుమల ఔ/శీ బిక్షపతి నాయక్ వయస్సు,38 సం.రాలు వృత్తి గృహిణి అనే మహిళ తేదీ 21.05.2026 రాత్రి 21.15 గంటల సమయంలో అపోలో ఫార్మసీ, చెంగిచెర్ల కు మందులు కొనడానికి వచ్చి అక్కడి వద్ద నుండి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. వ్యాపార ఆర్థిక సమస్యల కారణంగా ఆమె ఇంటి నుండి వెళ్లి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళా వివరాలు తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని మేడిపల్లి సిఐ సి.ఎచ్ శంకరయ్య తెలిపారు.

## శ్రీ చిలుకేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు కోటిలింగ స్థాపనకు దాతలు ముందుకు రావాలి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం (వాయిస్ టుడే): ఉప్పల్ చిలుకనగర్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. చిలుకానగర్‌లో నిర్మిస్తున్న శ్రీ చిలుకేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు కోటిలింగ స్థాపనకు దాతల సహకారాన్ని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు సమావేశం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక చిలుకానగర్ బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ కుమార్ అతిథులుగా విచ్చేశారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మరియు నిర్మాణ పనులకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కోటిలింగాల స్థాపనకు ప్రజలు స్వచ్ఛందగ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. దాతలకు అందించే శివలింగాలను మరియు దాతల వివరాలు నమోదు చేసుకునే కార్యక్రమాన్ని ఎమ్ ఎల్ ఎ చేతుల మీదుగా ప్రారంభించినారు ఈ కార్యక్రమం లో చిలుకానగర్ స్థానిక నాయకులు ,ప్రజలు , భక్తులు పాల్గొన్నారు. మరోవైపు ఆలయ నిర్మాణాన్ని మరింత వేగంగా పూర్తి చేసేందుకు భక్తులు, దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది. ఈకార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ శక్తిమేర విరాళాలు అందించి సహకరించాలని కోరారు.




## ప్రభుత్వం సెంట్రింగ్ యూనియన్ డిమాండ్లు పూర్తి చేయాలి

### హబీబ్ ఫాతిమా నగర్ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్

జూబ్లీహిల్స్ 24 మే (వాయిస్ టుడే ): గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 16-05-2026 నుంచి సెంట్రింగ్ పని బంద్ కొనసాగుతోంది. కార్మికులకు శాశ్వత గుర్తింపు కార్డులు, 55 ఏళ్లు నిండిన వారికి నెలకు రూ.5,000 పెన్షన్, ESI వైద్య సదుపాయం, ప్రమాద మరణ పరిహారాన్ని రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలపై తక్షణ చర్యలు, ఉచిత బస్ సౌకర్యం, ఫ్యూచర్ సిటీలో 2 ఎకరాల స్థలం కేటాయింపు, నిరుద్యోగులకు శిక్షణతో పాటు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. సెంట్రింగ్ లేబర్ కుమార్తె వివాహానికి రూ.2 లక్షల సహాయం, ప్రతి నెల అమావాస్య రోజున సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.



## వీకెండ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మే 24(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్)పరిధి జీడిమెట్ల గ్రామం హనుమాన్ క్రికెట్స్ గ్రౌండ్స్ లో పండు,సంతు మరియు యూసఫ్ నిర్వహించిన వీకెండ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం లో పాల్గొని యువత చదువుతో పాటు క్రీడలలో కూడ ఉత్సాహంగా పాల్గొనాలని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, చక్రి, అరవింద్, సతీష్, రాజు,సందీప్ గౌడ్, పాపయ్య, అంజయ్య, వీరేశం, క్రాంతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం 25 మే 2026

## వేసవిలో భువనగిరి పట్టణ ప్రజలకు తాగునీరు సమృద్ధిగా అందిస్తాం

**భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**

**2వ వార్డులో బోరు పనులు ప్రారంభించిన భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– భువనగిరి పట్టణంలో ప్రజలందరికీ ఈ వేసవిలో తాగునీటిని సమృద్ధిగా అందించేందుకు పట్టణంలోని అన్ని వార్డులలో నూతనంగా బోర్లు వేయిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమారులు అన్నారు. పట్టణంలో బోర్లు డ్రైనేజీలు రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులు తెప్పించి భువనగిరి పట్టణంలోని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తన వంతు కార్యక్రమాన్ని నెరవేరుస్తానని ఈ సందర్భంగా చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా భువనగిరి పట్టణంలోని 2వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బోరు పనులను ప్రారంభించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో, కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ–.."వార్డులో నీటి కొరత తీర్చేందుకు వెంటనే బోరు మంజూరు చేశామని,ప్రతి ఇంటికీ.. భువనగిరి పట్టణ ప్రజలందరికీ ఈ వేసవిలో తాగునీరును సమృద్ధిగా అందించడమే మా లక్ష్యం" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలీశెట్టి అనిల్, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు, వార్డ్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## రామాజీపేట గ్రామంలో ఉన్న పత్తి విత్తనాల కంపెనీని వద్ద గోదాంగా మార్చడం కోసం కృషి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని రామాజీపేట గ్రామంలో ఉన్న పత్తి విత్తనాల కంపెనీని వద్ద గోదాం గా మార్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..ఆ గోదామును ఆర్డీవో కృష్ణ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక నాయకుల తో కలసి సందర్శించారు. రైతులు ధాన్యం నిల్వ చేసేందుకు రైతులకు ఇబ్బందులు పడకుండా ఉండాలని భావించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారులతో ప్రత్యేకంగా చర్చించి ఈ గోదాం ఏర్పాటుకు కృషి చేశారు. దీంతో రామాజీపేటతో పాటు పరిసర గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే నమ్మకంతో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఇప్పటికే ఆలేరు నియోజకవర్గంలో సుమారు 85 శాతం వడ్ల కొనుగోళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ గోదాం ఏర్పాటు వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు ధాన్యాన్ని సమయానికి విక్రయించే అవకాశం లభిస్తుందన్నారూ. రైతుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ.99.55 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు..యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో వేద పాఠశాల భూమిపూజ కార్యక్రమం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీసీసీ డెలిగేట్, తంగళ్ళపల్లి రవికుమార్ తదితరుల దృశ్యం.**

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి



యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ.99.55 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు..యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో వేద పాఠశాల భూమిపూజ కార్యక్రమం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితరుల దృశ్యం.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి

# రాష్ట్ర రథసారథి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం

**భువనగిరిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**

**కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.. సంఘటన సుజన్ అభియాన్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే ఊపిరిగా ప్రజా సేవలో కొనసాగుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోత్నక్ ప్రమోద్ కుమార్ లు ఉన్నారు. ఆదివారంరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాయగిరి సహృదయ అనాధ ఆశ్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తల ఆశ కిరణం బడుగు బలహీన వర్గాల స్వరం అందరి మనసులను గెలుచుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంఘటన సుజన్ అభియాన్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ ఎన్ ఎస్ యు ఐ నుండి యువజన కాంగ్రెస్ లో పని చేస్తూ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అంచలంచలుగా ఎదుగుతూ నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ జెండా కోసం నిరంతరం తన సేవలు అందిస్తూ ఈనాడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి రథసారథి కావడం ఆయన అభ్యున్నతికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తల కోసం నిరంతరం శ్రమించి మరీ ముఖ్యంగా పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ కి ఎప్పటికప్పుడు కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు సమస్యలు వాళ్లకు రావలసిన పార్టీ పదవులు ప్రభుత్వ పదవులు విషయంలో సమన్యాయంతో సమాలోచనలతో పని చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉన్న నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై అయి 25 నెలలు నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ పార్టీ రెండు జోడెద్దులుగా ప్రజా ప్రభుత్వానికి ముందుకు తీసుకు వెళ్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలతో ఫలాలు అందజేస్తూ ముందు సాగుతున్నారని అన్నారు. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శ్రీ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో మరి ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు పడిగెల ప్రదీప్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ పట్టణ అధ్యక్షులు డాకురి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని ప్రజలు ఆరోగ్యవంతులు కావాలి

**:– ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ చెక్–అప్ క్యాంప్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. మౌలాలి 2 బిహెచ్కె ప్రాంగణంలో ఆదివారం ఉదయం నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఫిజియోథెరపీ, హోమియోపతి, బీపీ, షుగర్, ఈసీజీ తదితర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత కళ్లజోడులు అందించడంతో పాటు కంటి ముత్యబిందు శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎం. శ్రీదేవి, వెంకటేష్ గౌడ్ ,పీడబ్ల్యుటి చైర్మన్ చి. వరప్రసాద్, రెటినోవా ఫౌండేషన్ డైరెక్టర్ డి. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదులు అధికంగా చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**:– ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– రామంతాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూనం భవన్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మెంబర్‌షిప్ సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , పసుల ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముత్యాల నర్సిములు, స్థానిక నాయకులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ ట్రేడ్ యూనియన్ భవన నిర్మాణం ఉప్పల్ మండల యూనియన్ ఆధ్వర్యంలో కొంగరి ఉమాదేవి కి 2లక్షల ఆర్థిక సాయం

నాచారం (వాయిస్ టుడే):తెలంగాణ ట్రేడ్ యూనియన్ కొంగరి ఉమాదేవి కార్మికురాలు మరణం.. లేబర్ కార్డు ద్వారా మరణించిన ఉమాదేవికి రెండు లక్షల రూపాయలు తెలంగాణ ట్రేడ్ యూనియన్ భవన నిర్మాణం ఉప్పల్ మండల యూనియన్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. కొంగర్ ఉమాదేవి కుమారుడు సోను కుమార్ కి సంఘం సభ్యులు తన్నీరు శ్రీనివాసరావు జిల్లా ఉపాధ్యక్షులు గౌరవ అధ్యక్షులు సుబ్బారావు యూనియన్ ప్రెసిడెంట్ టి కృష్ణ జిల్లా సెక్రెటరీ టి మాధవరావు ఉపాధ్యక్షులు ఉంచాల శ్రీనివాసరావు డిండి శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ప్రభాకర్ ఏం శీను భక్తుల నారాయణ క్యాషియర్ మాధవ మైనార్టీ అధ్యక్షుడు ఎండి సలీం మండల ఇన్చార్జి పొన్నాల మహేందర్ కృపాకర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ విద్యార్థి ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షునిగా మడావి అజయ్...

**ఆదివాసీ స్టూడెంట్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ ఏర్పాటు**

సికింద్రాబాద్, మే 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివాసీ విద్యార్థి ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుని గా ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి మడావి అజయ్ ఎందుకయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆధార్ సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో ఏఈడబ్ల్యుసిఎ, ఆధార్ సొసైటీ జాతీయ అధ్యక్షులు గొంది వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి గేడం జనార్ధన్, స్టూడెంట్స్ అడ్వైజరీ అండ్ డిసిప్లినరీ కమిటీ ఇంచార్జి ప్రొఫెసర్ అప్కా నాగేశ్వర్ రావు, మెస్రం నాగోరావు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసీ స్టూడెంట్ ఫోరమ్ రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. ఆదివాసీ విద్యార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాత్మకంగా పనిచేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

**ఆదివాసీ స్టూడెంట్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ**

అధ్యక్షునిగా మడావి అజయ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జజ్జరీ గణేష్‌ను, ప్రధాన కార్యదర్శిగా గౌతమ్ దొర, ట్రెజరర్‌గా రాజశేఖర్, కార్యదర్శిగా రాంబాబు, కమిటీ సభ్యులుగా నవీన్ తదితరులు నియమింపబడ్డారు.

## 41 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**:– చిల్కానగర్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– బీరప్ప గడ్డ డివిజన్ లోని మస్జిద్ ఎదురుగా ఉన్న వీధిలో..బస్తీ దావకాన పక్కన వీధిలో సుమారు 41 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, నిర్ణిత సమయంలో రోడ్డు పనులు పూర్తయ్యే విధంగా అధికారులు పనులను పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని, కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ సమయంలో ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకున్నా నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయకున్నా కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కోకొండ జగన్,సాల్మన్ రాజ్, అడ్వకేట్ జగన్, మసి ఖురేషి ,బంటి గౌడ్,సికందర్, సంతోష్, మహిళా నాయకురాలు జయమ్మ, బస్తీ వాసులు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విప్లవ మార్గాన్ని వదిలివేయాలనే వాదనలు చరిత్రను వెనక్కి నడిపించే ప్రయత్నాలే...

## ప్రజల సమస్యలను ప్రజలే పరిష్కరించుకోవాలి...

## పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక సమన్వయకర్త ఆర్. భరద్వాజ...



సికింద్రాబాద్, మే 24 (వాయిస్ టుడే ప్రతినిధి): మారుతున్న కాలం పేరుతో విప్లవ మార్గాన్ని వదిలివేయాలనే వాదనలు చరిత్రను వెనక్కి నడిపించే ప్రయత్నాలేనని పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక సమన్వయ కర్త ఆర్.భరద్వాజ విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రజలే పరిష్కరించుకోవాలనీ, నక్సల్బరి చూపిన ప్రజాయుద్ధ మార్గమే ప్రత్యామ్నాయం అని పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని నక్సల్బరి వార్షికోత్సవం సందర్భంగా పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో నక్సల్బరి సదస్సును నాలుగు అంశాలుగా నిర్వహించారు. నక్సల్బరి రాజ్యాధికార భావన పై జరిగిన ఉదయం సెషన్‌కు రాజశేఖర్ అధ్యక్షత వహించగా, తమిళనాడు నుంచి వచ్చిన ప్రతినిధి వివేక్ ప్రసంగించారు.నక్సల్బరి చూపిన విప్లవ పంథా అంశంపై జయ అధ్యక్షతన వక్త ఎన్ రవి వివరించారు. మధ్యాహ్నం సెషన్‌లో దళారీ బ్యూరోక్రాటిక్ బూర్జువా వర్గం"పై పద్మ అధ్యక్షతన కేరళకు చెందిన అజిత్ మాట్లాడారు. అనంతరం ఆయుబ్ అధ్యక్షతన ఎన్ వేణుగోపాల్ సమకాలీన దేశీయ, అంతర్జాతీయ పరిస్థితుల్లో విప్లవ అవకాశాలు పై విశ్లేషణచేశారు. ఈ సందర్భంగా వక్తలు తమిళనాడు వివేక్, కేరళ అజిత్, ఎన్.వేణుగోపాల్, పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక సమన్వయకర్త ఆర్. భరద్వాజ, పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రధాన ప్రతినిధులు మాట్లాడుతూ... నక్సల్బరి ఉద్యమం దేశంలో వర్గపోరాటానికి దిశానిర్దేశం చేసిన కీలక ఘట్టమని తెలిపారు. దోపిడీ వర్గాలు తమ ఆధిపత్యాన్ని సులభంగా వదులుకోవని, వాటిని ఎదుర్కొనేందుకు ప్రజలు సంఘటితంగా పోరాడాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అనంతరం విప్లవానికి సరైన దిశలో ముందుకు వెళ్లడంలో లోపాలు జరిగాయని, ఎన్నికలరాజకీయాలకు పరిమితం కావడం వల్ల విప్లవ లక్ష్యాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. మారిన సాంకేతిక పరిస్థితులను కారణంగా చూపుతూ పోరాట మార్గాన్ని విస్మరించడం సరికాదని స్పష్టం చేశారు. నక్సల్బరి సూత్రికరణల వెలుగులోనే విప్లవోద్యమ సిద్ధాంతం, ఆచరణ ఇంతగా విస్తరించాయన్నారు. దశాబ్దల తరబడి ఊపిరి సలపని నిర్బంధం సహా, ఇటువంటి కాలంలో ఎత్తుగోడల వైఫల్యం వల్ల కూడా తాత్కాలిక ఓటమికి గురై, రెండేళ్లుగా చుట్టు ముట్టిన కగార్ వల్ల, అంతర్గత విద్రోహం వల్ల దెబ్బతినిపోయి ఉండవచ్చు కానీ ప్రజాపంతా దీర్ఘకాలిక ప్రజాయుద్ధంగా ఎదిగి ఈ దేశ విప్లవానికి ఓ అద్భుతమైన సైద్ధాంతిక , ఆచరణాత్మక ఉదాహరణగా నిలవబడిందని, సామాజిక సంఘర్షణను వర్గ సంఘర్షణగా మార్చడానికి దేశంలోని అనేక ప్రాంతాలకు విస్తరించి ప్రజలను ముట్టుకొని విప్లవంలోకి సమీకరించి, వాళ్లకు సైదాంతిక నాయకత్వాన్ని అందించిందన్నారు. ప్రస్తుత సంక్షోభ అనుభవం నుంచి ఈ సదస్సు ద్వారా నక్సల్బరి రాజకీయాలపై చర్చను విస్తరించి ప్రజల్లో చైతన్యం కల్పించడం లక్ష్యమని తెలిపారు. ఈ సదస్సులో పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక నాయకులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా జ్యోతిర్వాణి జ్యోతిష సదస్సు

### వైద్య జ్యోతిష్యం, జ్యోతిర్ వైద్యంపై ఆరోగ్య జ్యోతి సంచిక ఆవిష్కరణ

సికింద్రాబాద్, మే 24 (వాయిస్ టుడే ప్రతినిధి): జ్యోతిషానికి వైద్యానికి ఉన్న సంబంధాలను తెలియజేస్తూ రోగ నివారణ, రోగనిర్ధారణ పై ఉపాయాలను తెలియజేస్తూ జ్యోతిర్ వైద్యం పై ఒక ప్రత్యేక సంచిక "ఆరోగ్య జ్యోతి" ఆవిష్కరింపబడింది. ఈ మేరకు ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ లోని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆడిటోరియంలో వేద సంస్కృతి పరిషత్ ఆధ్వర్యంలో జ్యోతిర్వాణి జ్యోతిష్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వేద సంస్కృతి పరిషత్ అధ్యక్షులు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు సాగి కమలాకర్ శర్మ, దూరవిద్య కేంద్రం ప్రధాన సంచాలకులు ఆచార్య భట్టాచార్యులు, విశిష్ట అతిథి, దర్శనం మాసపత్రిక నిర్వాహకులు మారుమూల వెంకటరమణ శర్మ, ఆత్మీయ అతిథి ఆచార్య కేత మక్కా శివరాం ప్రసాద్, డాక్టర్ వైవి రాజ్యలక్ష్మి రావులు పాల్గొని కీలకోపన్యాసం చేశారు. డా. హరి ఉమాకాంత్, ఉపద్రక్ష సూర్యనారాయణమూర్తి, డా. కృష్ణకాంత, డా. విజయలక్ష్మి డా.శ్రీవల్లి దేవసేన లు జ్యోతిర్ వైద్యం పై వివరణ అందించారు. ఆహ్లాదకరంగా జ్ఞానాన్ని సమర్థించే విధంగా శాస్త్రీయ అవగాహన కల్పించారు. ముహూర్తఫని మహిళా పంచాంగం ప్రకృతి వైపరీత్యాలు పుస్తకావిష్కరణ జరిగింది. అష్టక వరకు, భావం ప్రభావం, జ్యోతిర్ వైద్యం వంటి అంశాలపై క్లాసెస్ సంబంధించిన విద్యార్థులందరికీ డాక్టర్ సాగే కమలాకర్ శర్మ సర్టిఫికెట్స్ అందజేశారు.



## ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగాలి

**వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు**

**ఉద్యమకారుల హక్కులు, గౌరవం కోసం కట్టుబడి పనిచేస్తా..**

**మోతే శోభన్ రెడ్డి...**

హైదరాబాద్, మే 24 (వాయిస్ టుడే ప్రతినిది): తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగాలని వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల నాయకుడు, కేకే కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి ని తార్నాక లోని వారి నివాసంలో వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు బీజేపీ, బీఆర్ఎస్, వివిధ రంగాల జేఏసీ నాయకులు, ఇతర పార్టీలకు చెందిన ఉద్యమకారులు శోభన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తొలి దశ, మలిదశ ఉద్యమకారుల సేవలు, త్యాగాలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఉద్యమకారుల సమస్యలు, వారి సంక్షేమం, గుర్తింపు అంశాలపై సమగ్రంగా పని చేసి న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి, వారికి ఆర్థిక సహాయం, ఆరోగ్య భద్రత, గృహ వసతి, ఉపాధి అవకాశాలు వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుల హక్కులు, గౌరవం కోసం తాను కట్టుబడి పనిచేస్తానని, ప్రతి ఉద్యమకారుడి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## రేసింగ్ బీభత్సం.. కానిస్టేబుల్‌కు గాయాలు

రాయదుర్గం: రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో రేసింగ్‌ను అడ్డుకునేందుకు యత్నించిన కానిస్టేబుల్‌పైకి కారు దూసుకు రావడంతో అతను గాయపడ్డారు. పోలీసులు సంబంధిత కారును వెంబడించి, ప్యాట్రోలింగ్ వాహనాన్ని అడ్డు పెట్టి ఆపేశారు. రేసింగ్ చేసిన యువకులను అదుపులోకి తీసుకున్నారు. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న కథనం ప్రకారం.. నాలెడ్జ్ సిటీ ప్రాంతంలోని టీ హబ్, మై హోం భుజ, నిలోఫర్ హోటల్ రోడ్లపై శనివారం అర్ధరాత్రి కొందరు యువకులు రేసింగ్‌లతో హంగామా చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. విధుల్లో ఉన్న కానిస్టేబుల్ రమేశ్, హోంగార్డు కృష్ణ అక్కడికి చేరుకున్నారు. అదే సమయంలో పెద్ద శబ్దాలు చేస్తూ హోండా సిటీ కారు వేగంగా దూసుకెళ్లడాన్ని వారు గమనించారు. ఆ వాహనాన్ని ఆపేందుకు రమేశ్, కృష్ణ యత్నించారు. ఆపకుండా వేగంగా ముందుకు దూసుకెళ్లడంతో.. కారు ముందు భాగం రమేశ్ కుడి చేతికి బలంగా తగలడంతో గాయమైంది. వెంటనే పోలీసు ప్యాట్రోలింగ్ వాహనాన్ని అడ్డు పెట్టి కారును ఆపారు. అందులోని యువకులను అదుపులోకి తీసుకున్నారు. మెహిదీపట్నం ఫిరోజ్ గాంధీ నగర్‌కు చెందిన మహ్మద్ రెహ్వాన్ (18) కారు నడిపినట్లు గుర్తించారు. కారులో అతడి స్నేహితులు ఓవాసిస్, అయాన్, వసీం ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు కారును వెంబడించడం, అడ్డుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## తీవ్ర ఎండలు - బైక్ డెలివరీలు రద్దు చేయాలి

**గవర్నర్ కు విన్నపం**

**గవర్నర్ లేఖ రాసిన తెలుగు రాష్ట్రాల యువ నాయకులు**
**దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపు రెడ్డి సాయిబాబా**



హైదరాబాద్ : మే 24;( వాయిస్ టూ డే) : ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రాపిడో, ఉబర్, స్విగ్గి, జొమాటో, జెప్టో, జియో మార్ట్ మరియు సంబంధిత బైక్ డెలివరీలను గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో రద్దు చేయాలని గౌరవనీయులైన రాష్ట్ర గవర్నర్ గారికి తెలుగు రాష్ట్రాల యువ నాయకులు, దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపు రెడ్డి సాయిబాబా సవినయంగా లేఖ ద్వారా విన్నపం చేశారు. గత రెండు రోజులుగా ఎండ తీవ్రత 45 నుండి 50 డిగ్రీల వరకు ఎక్కువగా ఉంది. మన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా కుటుంబ నడవిక కోసం బైక్ మీద డెలివరీ లు చేస్తున్నారు. ఇంతటి ఎండలో డెలివరీలు చేస్తున్న వారికి ఎండ దెబ్బ తగిలి వాళ్ళ ప్రాణాల మీదకి రావచ్చు. వాళ్లకు వచ్చే 100-200 రూపాయల కోసం ఈ ఎండలో తిరిగి ప్రాణాలను పోగొట్టుకుంటారు. కావున కుటుంబ పోషణ కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా మనకి డెలివరీలు చేస్తున్న వారి ప్రాణాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఎండ తీవ్రత తగ్గేవరకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బైక్ మీద డెలివరీ లు రద్దు చేయాలని మీకు లేఖ ద్వారా తెలియజేస్తున్నాను. వారి నిత్యవసరాలు దృష్ట్యా ఈ సమయంలో కోల్పోయిన డబ్బులు ఎండ తీవ్రత తగ్గిన తరువాత వచ్చేలాగా ఆయా కంపెనీలకు ఉత్తర్వులు జారీ చేయాలని కాలపు రెడ్డి సాయిబాబా అధ్యక్షులు- తెలుగు రాష్ట్రాల యువత దక్షిణ మధ్య రైల్వే సభ్యులు విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా సాయిబాబా - సుస్మ దంపతుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

హైదరాబాద్, మే 24 (వాయిస్ టుడే న్యూస్): హైదరాబాద్ ఖాజాగూడకు చెందిన కొమిరిశెట్టి సాయిబాబా--సుస్మ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ) వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శంషాబాద్‌లోని జైత్రి కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు లివద్దిరాజు రవిచంద్ర, లోక్‌సభ సభ్యుడు లిలిరఘునందన్ రావు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లిలిసర్దార్ పుటం పురుషోత్తమరావులి, ప్రముఖులు రౌతు కనకయ్య, తూడి ప్రవీణ్, ఆవుల రామారావు తదితరులు పాల్గొన్నారు. అతిథులు సాయిబాబా--సుస్మ దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



## 27న కూకట్‌పల్లిలో ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

### -- ఏర్పాట్లు పర్యవేక్షించిన బండి రమేష్

కూకట్‌పల్లి: మే 24(వాయిస్ టుడే): ఈ నెల 27న కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన జరగనుంది. మంత్రి రాక సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. కైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఫతేనగర్ పరిధిలోని అమృత్‌నగర్ తండాల్లో నివసిస్తున్న 62 మంది నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది. ఈ ఇళ్లకు సంబంధించిన పత్రాలను మంత్రి చేతుల మీదుగా అధికారికంగా అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసరాలను బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మంత్రి రాక సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద స్టేజి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రమేష్ వెల్లడించారు. అలాగే హేమ దుర్గా భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్, బ్లాక్ అధ్యక్షులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



## కొండాపూర్‌లో "శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" ఘన ప్రారంభం

### కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నేత ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి : మే 24(వాయిస్ టుడే): కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్ రోడ్ వద్ద నూతనంగా ప్రారంభమైన "శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" మరియు "శుభమ్ గ్రాండ్ టేక్ ఏ వే అండ్ కేటరింగ్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. డా. యాళ్ళ వరప్రసాద్, ఎం. వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు కార్యక్రమానికి బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత నేత రవణం స్వామి నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఒకేచోట ఆతిథ్యం, విందు, వినోదం, వేడుకల కోసం ఉత్తమ సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో ముందుకు రావడం స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పోలెబోయిన గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు




హైదరాబాద్, మే 24 (వాయిస్ టుడే న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమన్వయంతో పార్టీని, ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్న తీరు కాంగ్రెస్ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని కలిగిస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందన్నారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ వైస్ ప్రెసిడెంట్ కుమార్ రావు, వాజీద్ మెహెక్, బండి సురేందర్, ఇఫ్తేకర్ అలీ, శకుంతల, రేణుక, సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
సోమవారం 25 మే 2026

## తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన పురుషోత్తంకు ఘన సన్మానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 24: నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శనివారం పురుషోత్తం ను ఘనంగా సన్మానించారు శుక్రవారం రోజు హైదరాబాదులోని పద్మిని హోటల్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పురుషోత్తం ను ఆదివారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఘనంగా సన్మానించడం జరిగింది. మునుముందు మరెన్నో పదవులను అందుకోవాలని ఈ సన్మానంలో పలువురు అభినందించారు. హక్కుల్ని సాధించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజురా గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు టీకె శ్రీనివాస్. తమ్మ రాశి సురేష్ పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం



రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం మరియు రాజ్యాధికార సాధన లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించినట్లు తెలియజేయడం జరుగుతుంది.

పార్టీ సభ్యత్వ రుసుము కేవలం రూ.200 మాత్రమే.

సభ్యత్వ ప్రయోజనాలు:

1. పార్టీ సభ్యుడి మరణం సంభవించిన పక్షంలో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడుతుంది.
2. ప్రమాదంలో వికలాంగత్వం కలిగిన సభ్యులకు రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుంది.

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసుకొని తెలంగాణ రాజ్యాధికార ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.



## ఘనంగా పి. నరసారెడ్డి విగ్రహ ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే24: నిర్మల్ జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ సమీపంలో మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి పి. నరసారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బీసీ సంక్షేమం మరియు అభివృద్ధి శాఖ సలహాదారులు పాల్గొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మల్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు పొందిన పి. నరసారెడ్డిని స్మరించుకుంటూ ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు కార్యక్రమంలో వక్తలు తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లిశ్రీహరి రావులి మాజీ మాజి మంత్రి వేణుగోపాల చారి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చార్ధామ్ యాత్రలో వేములవాడ వాసి ఆకుల నరేష్ మృతి



రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే ప్రతినిధి) :చార్ధామ్ యాత్రకు వెళ్లిన వేములవాడ వాసి ఆకుల నరేష్ (56) హఠాన్మరణం చెందారు. పట్టణంలోని చెక్కపల్లి రోడ్డుకు చెందిన ఆకుల నరేష్ కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ ముషీరాబాద్‌లో నివసిస్తున్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆయన భార్య ఇటీవల స్వదేశం రాగా, కుటుంబంతో కలిసి నాలుగు రోజుల క్రితం చార్ధామ్ యాత్రకు వెళ్లారు. ఆదివారం ఉదయం కేదార్నాథ్ సమీపంలో శ్వాస సంబంధించిన సమస్య తీవ్రం కావడంతో ఆకుల నరేష్ మృతి చెందినట్లు బంధువుల ద్వారా తెలిసింది.

## గాలి వర్షాలకు 10. లక్షల నష్టం

మహబూబ్నగర్ జిల్లా మే; 24 (వాయిస్ టుడే): జడ్చర్ల లో మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలివాన బీభత్సం దాని యొక్క నష్టం అంతా ఇంతా కాదు. స్థానిక డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ గాలివాన బీభత్సానికి సోలార్ ప్యానల్స్, రేకుల షెడ్, బట్టర్ ఫ్లై ఎలక్ట్రికల్ పోల్స్, తెలంగాణ బొటానికల్ గార్డెన్లో ఇటీవల నిర్మించిన నెట్ హౌస్ అదే విధంగా పెద్దపెద్ద చెట్లు సుమారు పదికి పైగా విరిగిపోయాయి. ఈ బీభత్సం యొక్క నష్టం సుమారుగా 10 లక్షల వరకు ఉండవచ్చని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుకన్య తెలిపారు. కళాశాలకు సెలవులు కావడం వల్ల ప్రమాదం ఏమి జరగలేదు. పెద్దపెద్ద చెట్ల కొమ్మలు విరిగి పడటం వల్ల ఫెన్సింగ్ ఎక్కడెక్కడ విరిగిపోయాయి. మొదటి అంతస్తులో ఉన్న రేకుల షెడ్డు కు సంబంధించిన రేకులు మొత్తం అమాంతం ఎగిరిపోయి సిగ్నల్ గడ్డకు సమీపంలో పడ్డాయి. ఈ నష్టాన్ని ప్రత్యక్షంగా గమనించిన గార్డెన్ సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్య కళాశాల ప్రిన్సిపాల్ మీడియాకు తెలిపారు.

# బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి. హనుమంతరావుకు ఘన సన్మానం



హైదరాబాద్, మే 24 (వాయిస్ టుడే న్యూస్): కాచీగూడ మున్నూరుకాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన వి. హనుమంతరావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంఘ ప్రతినిధులు హనుమంతరావు కి శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. వి. హనుమంతరావు గారికి సామాజిక అంశాలపై ఉన్న విస్తృత అనుభవం, ప్రజా సమస్యలపై ఉన్న అవగాహన ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బీసీ సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు కావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న మున్నూరుకాపు సంఘం సేవలను కూడా ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ, వి. హనుమంతరావు దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ సలహాదారు పదవి లభించడం సంతోషకర విషయమని పేర్కొన్నారు. ఆయన అనుభవం, ప్రజా సేవా దృక్పథం రాష్ట్రంలోని బీసీ వర్గాల అభ్యున్నతికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు మరింత సమర్థవంతంగా చేరేందుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మానానికి స్పందించిన వి. హనుమంతరావు తనపై చూపిన అభిమానానికి కాచీగూడ మున్నూరుకాపు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధిలో సామాజిక సంఘాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా పనిచేస్తూ, తన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి బీసీ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు, స్థానిక నాయకులు, ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు అండగా ఉంటా..

### వైశ్యులు కేవలం లక్ష్మీ పుత్రులే కాదు.. సరస్వతీపుత్రులని నిరూపించారు..

### ప్రతిభా పురస్కార కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ఇందూరు: పేద విద్యార్థులకు తమ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని లక్ష్మీ కళ్యాణం మండపంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైశ్యులు అంటే లక్ష్మీ పుత్రులే కాదని సరస్వతీ పుత్రుడు కూడా ఉంటారని తెలిపారు. పదో తరగతి ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముమ్ముందు మరిన్ని విజయాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ధన్పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇప్పటికే అనేకమంది పేద విద్యార్థులకు విద్యను అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి కూడా భవిష్యత్తులో తన సహకారం ఉంటుందన్నారు. ఇలాంటి ప్రోత్సాహకాల వల్ల విద్యార్థులు మరింత ఉత్తమంగా రాణించే అవకాశం ఉంటుందన్నారు. జీవితంలో ఏదైనా దోచుకునే అవకాశం ఉంటుంది కానీ.. విద్యను ఎవరూ దోచుకోలేరన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పోల విఠల్ గుప్తా పాల్గొన్నారు.

## తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుంటోల్ల వెంకటస్వామి ఏకగ్రీవ ఎన్నిక



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే24: హైదరాబాద్ , సికింద్రాబాద్ జంట నగరాలలో గల జేబీఎస్ బస్ స్టేషన్ పక్కన గల పద్మిని హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమ్మేళనం కార్యవర్గ సమావేశ కార్యక్రమాలు మూడు రోజుల పాటు జరిగినవి. తేదీ.22.05.2026 నుండి తేదీ.24.05.2026 వరకు కొనసాగినవి. ఈ సమ్మేళన కార్యక్రమాలు వ్యవస్థాపక అధ్యక్షులు కాటుకూరి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న, రాష్ట్ర కోశాధికారి ఆరెల్లి మల్లేష్ వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన నాయకులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవస్థాపక అధ్యక్షులు కాటుకూరి మల్లేష్ మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చేటట్లు చూస్తామని అన్నారు. అర్హులైన ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ లు అందరికీ ఇండ్ల స్థలాలు వచ్చేటట్లు చూస్తామని అన్నారు. ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులను చిన్న చూపు చూడవద్దని అన్నారు. ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులను కుల మత వర్గ భేదాలు లేకుండా చూడాలని అన్నారు. సమావేశాలు అనంతరము రాష్ట్ర కమిటీ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో నిర్మల్ జిల్లాకు చెందిన తెలంగాణ గళం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కుంటోల్ల వెంకటస్వామి ని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ నన్ను రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్న తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులకు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మండలాలలో కమిటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేయడానికి నా వంతు ఎల్లవేళలా ముందుండి కృషి చేస్తానని అన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, మే 24( వాయిస్ టుడే ): కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలినాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు. సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు. 2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని, ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం, మహిళా కమిటీలు, మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు. జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని, కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 2000 – 2001 విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## విద్యా నేర్పిన గురువులకు ఘన సన్మానం

బోయినపల్లి ఏప్రిల్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): 25 సంవత్సరాల క్రితం ఒక చోట చదివి పై చదువుల కోసం విడిపోయి ఎక్కడెక్కడో స్థిరపడ్డారు 25 ఏళ్ల క్రితం ఎక్కడ విడిపోయారో మళ్లీ అక్కడే కలవాలని నిర్ణయించుకుని 25 ఏళ్ల తర్వాత కలిశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2000 ,2001 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 25ఏళ్ల తర్వాత మళ్లీ బోయిన్పల్లి మండల కేంద్రంలో చదువు చెప్పిన గురువులతో కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 2000 2001 సంవత్సర పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్య నేర్పిన గురువులను ఆహ్వానించారు.25 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరిని ఒకరు మళ్ళి పరిచయం చేసుకుంటూ గుర్తుపట్టావా అంటూ ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు కుటుంబ వివరాలు చెప్పుకొని ఆనంద వ్యక్తం చేశారు విద్య నేర్పిన గురువులను సన్మానించి మెమెంటో లు అందజేశారు.







## ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే24: నిర్మల్ జిల్లా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసి వారి మధ్య కేక్ కట్ చేశారు. అంతకుముందు పురాతన నగరేశ్వర వాడ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ జిల్లా కార్యదర్శి ఎంబడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## గోదావరి పుష్కరాలకు సిద్ధమవుతున్న ఆదిలాబాద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 24: 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల్లో ఏర్పాట్లు వేగవంతం ముందుకుందుకున్నాయి. జిల్లాలోని బాసర సరస్వతి దేవాలయం ఘాట్ తో పాటు సోల్ గోదావరి సంగమ ప్రాంతమైన దేవాపూర్ స్వర్ణ ప్రాజెక్టు పరిసర గాట్ల అభివృద్ధికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. భక్తులు రద్దీ దృశ్య రహదారులు తాగునీరు పారిశుద్ధ్యం. వైద్య శిబిరాలు భద్రత ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే 1000 కోట్ల ప్రభుత్వం కేటాయించింది.

## నిర్మల్ రాజకీయాలపై వేణుగోపాల చారి ఫోకస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే24: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో ఎందరో నాయకులకు రాజకీయ గురువుగా పేరుగాంచిన సముద్రాల వేణుగోపాల చారి. నిర్మల్ రాజకీయాలపై సాధించారు. 1985 మద్యాంతర ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా తొలి విజయం సాధించిన వేణుగోపాల చారి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అదే నియోజకవర్గంలో నుండి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న ఆయన వేణు యువసేన . పేరుతో తన పాత కార్యకర్తలను ప్రజల్లోకి పంపిస్తున్నారు. నిర్మల్ రాజకీయాల్లో చారి కార్యకలాపాలు ప్రస్తుతం చర్చ నియంషకంగా మారాయి.

## ప్రపంచ తెలుగు సాహిత్య సభల గోడప్రతుల ఆవిష్కరణ




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే24: నిర్మల్లోని వెన్నెల డ్యాన్స్ అకాడమీ వేసవి నృత్య శిక్షణ హాల్లో లి7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు గోడప్రతులను శ్రీ శ్రీ కళా వేదిక తెలంగాణకార్యదర్శి ,ప్రముఖపద్యకవి డా బి.వెంకట్, ప్రముఖ నేత్రవైద్యచికిత్సనిపుణులు డా ఉప్పు కృష్ణంరాజు, తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ హన్మంతు, కోశాధికారి పోలీస్ భీమేశ్, కవియాత్ర జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కారం శంకర్ , చైర్మన్ కారం నివేదిత,వెన్నెల డ్యాన్స్ అకాడమీ డైరెక్టర్ ఏ.ధన్ రాజ్ , జానపద సింగర్ సాయికృప, ఆధ్యాత్మిక యువ ప్రముఖ్ అరుణ్ కుమార్ శర్మ, నృత్య శిక్షణ విద్యార్థులు కలిసి ఆవిష్కరించారు. శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ కార్యదర్శి,తెలుగు ప్రపంచ సాహిత్య సభల సమన్వయకర్త , ప్రముఖ పద్యకవి డా బి.వెంకట్, నేత్ర వైద్య చికిత్సనిపుణులు ప్రముఖకవి డా ఉప్పు కృష్ణంరాజు లులి మాట్లాడుతూ – లిశ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సాహితీ సంస్థ చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణంలి ఆధ్వర్యంలో రాబోయే జూన్ 6,7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరములో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో “7 వ ప్రపంచ తెలుగు సాహిత్య సభలు జరుపడము చాలా ఆనందదాయకమని” ఈ సభలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సాహిత్య విభాగంలో–ప్రపంచ తెలుగుకవిసమ్మేళనం, సాహిత్య సదస్సులు,పాత్ర సమర్పణ, పుస్తకావిష్కరణకలు, పద్యకవిసమ్మేళనం, బాలకవి, యువకవి సమ్మేళనం, అష్టావధానం, సాంస్కృతిక విభాగంలో–కూచిపూడి నృత్య ప్రదర్శనలు,జానపద నృత్యాలు,గిరిజన నృత్యాలు, సాంప్రదాయ నృత్యాలు,ట్రాక్ సింగింగ్,మిమిక్రీ, ఇంద్రజాలం,రంగస్థల ప్రదర్శనవిభాగంలో–నాటకాలు, నాటికలు, ఏకపాత్రాభినయాలు,తోలుబొమ్మలాట,హరిదాసు కథలు, బుర్రకథలు, డప్పువాయిద్యాలు,ప్రత్యేక ఆకర్షణలు విభాగంలో–ప్రాచీన కవులు వారసుల ప్రదర్శన,జానపద కళారూపాల ప్రదర్శన, సాహిత్య ప్రముఖుల సన్మానం,యువకులకు ప్రత్యేక వేదిక, సాహిత్య అవార్డులు ప్రదానం,పుస్తకం ప్రదర్శనలు విభాగంలో –ఓపెన్ మైక్ కవితా వేదిక,ఉత్తమకవి,ఉత్తమకళాకారులకు పురస్కారాలు,సంగీతం విభావరి,చిత్రకళాప్రదర్శన, సాహిత్య ర్యాలీ,కవితా యాత్ర,వంటివి ప్రపంచ తెలుగు సాహిత్య సభల్లో ఉంటాయని అన్నారు.ఆసక్తిగల కవులు, కళాకారులు తప్పక పాల్గొని, ఈ సభలను విజయవంతం చేయాలని అన్నారు.కవులు, కళాకారులు, విద్యార్థులు,యువకులు,నృత్య దర్శకులుపాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి



వరంగల్ ( వాయిస్ టుడే) మే 24 : వరంగల్ నగరం లోని అండర్ రైల్వే గేట్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతానికి చెందిన చింతనూరి సరోజన (70) సంవత్సరాల వృద్ధురాలు శనివారం ఉదయం 8:30 గంటల సమయం లో ఆమె నివాసంలో మృతి చెందడం జరిగింది.గత వారం రోజులుగా ఎండలు విపరీతంగా కొడుతుండటంతో, వేసవి తాపాన్ని తట్టుకోలేక వడదెబ్బతో ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి ఇంట్లో నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్**



మాడుగుల పల్లి మే 24( వాయిస్ టుడే ): నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కలిసి పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన నిబద్ధత నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు..నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రభుత్వంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. భగవంతుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య పాశం సంపత్ రెడ్డి జూకూరి కృష్ణయ్య పుల్లెంల సైదులు పుల్లెంల నరసింహ బొంగర్ల నరేష్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు వివిధ విభాగాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాదిగ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ మాదిగ సంఘం ఆధ్వర్యంలో లోకమాత రేణుక ఎల్లమ్మ తల్లి పండగను పురస్కరించుకుని పోచమ్మ బోనం ఎత్తారు. ఉదయం వేకువజామునే నిద్ర లేచిన మహిళా మణులు భక్తి శ్రద్ధలతో బోనం వండి నిలారం తో తల్లి మమ్మల్ని సల్లం గా చూడాలని పబ్బతి పట్టి ఎల్లమ్మ లంద వద్ద బోనాలను ఉంచి దయ్యత్ వొళ్ళతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డప్పు చప్పుట్ల మధ్య పోతురాజుల గర్జనలో ఆయి టోల్లె అమ్మవారి రూపు మదిలో తలుచుకుంటు మార్కెట్ కాలని నుండి అంగడి బజార్ మీదుగా పోచమ్మ ఆలయం వరకు ర్యాలీగా వచ్చి అమ్మ వారికి బోనం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో యువజన,కుల,డప్పుల సంఘం మరియు మహిళలు పాల్గొన్నారు.



## రాయికల్ ప్రథమ పోచమ్మ తల్లికి బోనాలు

రాయికల్ : (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ లో విశ్వబ్రాహ్మణ మనుమయ భక్త బృందం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మాటలు ఇంటింటికి బోనం తీస్తూ డప్పు చప్పుల్లు మరియు పోతరాజుల నడుమ భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెల్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. రాయికల్లో ప్రథమ పోచమ్మ తల్లికి గత సంవత్సరం పున విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసిన సందర్భంగా 11 నెలలలో మారుబోనం తీయడానికి విశ్వబ్రాహ్మణ కులస్తులు అందరూ కలిసి ఐకమత్యంతో ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరహరి, గట్టుపల్లి శ్రీనివాస్, గట్టుపల్లి నర్సయ్య, పెడివెల్లి నడిపి నర్సయ్య,ఇమ్మడి విజయ్ కుమార్, పెడివెల్లి అభినవ్, గట్టుపల్లి రవి కిరణ్, గట్టుపల్లి నవీన్ లతోపాటు భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి ధాన్యం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 24: నిర్మల్ జిల్లా వరి మొక్కజొన్న దాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలపకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు సుదర్శన్ రెడ్డిసూచించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్లో వరి మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల పరిస్థితి ధాన్యం తరలింపు నిలువ సామర్థ్యాలపై సమగ్రంగా చర్చించారు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి శ్రీహరి రావు జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బాసర అమ్మవారికి రూ.1.6 లక్షల బంగారు నెక్లెస్ సమర్పణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే24: నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ కు చెందిన రెడ్డి శెట్టి భాస్కర్ ధనలక్ష్మి దంపతులు సుమారు రూ.1.6 లక్షల విలువైన బంగారు నెక్లెస్ ను మొక్కుగా సమర్పించారు. తమ కుమారుడికి అమ్మవారి దయతో సాఫ్ట్ వేర్ ఉద్యోగం వచ్చిందని ఆ మొక్కను తీర్చుకునేందుకు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చారని దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి సహకరించారు.

## డీసీఎం వ్యాన్ ఆటో ఢీకొని వృద్ధురాలు మృతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 24: నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలం ఎల్లపల్లి గ్రామానికి చెందిన బీమాయి 60 అనే వృద్ధురాలు ఆదివారం సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలో శ్రీ మహా పోచమ్మ అమ్మవారి దర్శనం అనంతరం ఆటోలో ఇంటికి తిరిగి వెళ్ళుతుండగా వెనక నుండి వచ్చిన డీసీఎం వ్యాన్ ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బీమాయి ఆటో లోంచి కింద పడిపోవడంతో డీసీఎం ఆమె తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

వాయిస్
హైదరాబాద్
సోమవారం 25 మే 2026

# పూటకో పార్టీ మారే బీఆర్ఎస్ నాయకులారా.. విమర్శలకు ముందు ఆత్మపరిశీలన చేసుకోండి!

- తెల్లారితే మా విజ్ఞన్న ఇంట్లో ఉండేది మీరు కాదా!
- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోబిన్
- యూత్ కాంగ్రెస్ నాయకుల ధ్వజం



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-24 వాయిస్ టుడే : ఊసరవెల్లిలా పూటకో పార్టీ మార్చి జీవనోపాధి కొనసాగించే మీరు మా నాయకుడు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను విమర్శించే స్థాయి మీది కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోబిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరేపల్లి కిరణ్, దాసరి విజయ్, అంతటి అభినవ్ లు ధ్వజమెత్తారు. గతశీలో రెండు పర్యాయాలు సుల్తానాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పనిచేసి పట్టణాన్ని అభివృద్ధి పరిచి, పట్టణానికి ఎండ కాలంలో సైతం నీరు అందించిన ఘనత మా నాయకునిదన్నారు. పారుపల్లి గుణపతి చేసిన ఆరోపణలు సాక్ష్యాలతో నిరూపించాలని అన్నారు. నీ పైన పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసులు , నేర చరిత్ర ఎవరి మీద ఉన్నాయని ప్రజలందరికీ తెలుసునని అన్నారు. పట్టణంలోని మాల కుంటను ఆక్రమించుకొని గంగపుత్ర, ముదిరాజ్ లను చాపలు పట్టుకోకుండా నీవు ఒక్కడివే స్వంతముగా చేసుకొని మాల కుంటను ఆక్రమించుకొని ప్లాట్లు పెట్టి అమ్ముకున్న చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. హమాలీ కూలీలపై డబ్బులు తిన్నామని ఏ ఒక్క హామాలితో నైనా నిరూపించాలని డిమాండ్ చేశారు. వైన్స్ షాపులపై మా నాయకుడికి సంబంధమే లేదన్నారు. బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షునిగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్ లు అమ్ముకున్న నివు మా నాయకుణ్ణి విమర్శిస్తావా. పేకాట అనుమాల బాబురావు నీవు ఊళ్ళో అందరి వద్ద డబ్బులు అప్పులు చేసి బతికే బతుకు నీది కాదా, ఇంటి నిర్మాణాలు చేసుకుంటే లంచం ఇవ్వకుంటే తట్ట, పార గుంజుక పోయి ఇంటి పనులు ఆపించి, ఇంటి గోడలు కూల్చివేసిన చరిత్ర నీది గాంధీనగర్ ప్రజల అందరికీ తెలుసునని అన్నారు. ఒక్క సిగరెట్ ఉద్దేర ఇయ్యలేదని టైలాల ను తీయించి చరిత్ర నీది అన్నారు. గాంధీనగర్ లో సర్వే నంబర్ లను రిజిస్ట్రేషన్ చేయిస్తానని డబ్బులు వసూళ్లు చేసి, నీ ప్రభుత్వం అధికారంలో ఉండి చేయించక పోతే డబ్బులు ఇచ్చిన వారందరు నీ ఇంటి కి వస్తె వాటర్ ట్యాంక్ ఎక్కి బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర నీదన్నారు. అప్పులు చేసి పేకాట ఆడుతూ అందరికి అప్పులు ముంచే నివు సిగ్గు లేకుండా మాట్లాడే స్థాయి నీది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి ఇల్లు పాదీ అందరి కాళ్ళు మొక్కి కౌన్సిలర్ గా గెలిచినావు తప్ప ఏమి లేదన్నారు. ఇప్పటికైనా పేకాట బాబురావు బతుకు దెరువు కొరకు పని చేసుకొని బతుకు. ఒక ఆడ బిడ్డ వద్ద ఐదు లక్షలు అప్పు తీసుకొని ఆడ బిడ్డ కు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి ఉల్టా ఆడ బిడ్డ పై కేసు పెట్టిన నీవు నీతి మంతునిలా మాట్లాడటం సిగ్గు ఉండాలన్నారు. ఈర్షతో రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక అసత్య ఆరోపణలు చేసి మా నాయకుణ్ణి విమర్శిస్తే తిరిగి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మీ స్థాయికి అయ్యప్ప గుడికి మా నాయకుడు కాదు మేము చాలు మీరు ఎప్పుడూ డేట్ పెట్టిన వస్తామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరేపల్లి కిరణ్ ,దాసరి విజయ్, కామ సంజీవ్, అంతటి అభినవ్ గౌడ్, సామనపల్లి శివ, బొమ్మ సాయి, శ్రీమంతుల శివ, భగవాన్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## కొదురుపాకలో కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు ఘన సన్మానం

**బోయినిపల్లి ప్యాక్స్ చైర్మన్ శ్రీ జోగినపల్లి వెంకటరామారావు ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ..**

**పాల్గొన్న గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు**

బోయినపల్లి ఏప్రిల్ 23 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ కు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. గ్రామ సీనియర్ నాయకులు వెంకట రామరావు ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కొదురుపాక గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు మరియు రజక సంఘం సభ్యులు, స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా మండల పగ్గాలు చేపట్టిన సువీన్ యాదవ్ కు వారు, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షల వెల్లువ కురిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యావంతుడు, నిబద్ధత కలిగిన యువ నాయకుడు సువీన్ యాదవ్ నేతృత్వంలో బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, అందరినీ సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు.

## సేవ చేయాలంటే పదవులు, అధికారం అవసరం లేదు: ఎడపల్లి బాబు

**వడదెబ్బతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థికసాయం - పరామర్శ**



బోయినపల్లి ఏప్రిల్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన ఊరగొండ లక్ష్మీ నారాయణ శుక్రవారం వడదెబ్బతో మృతి చెందిన నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఎడపల్లి బాబు మానవతా దృక్పథంతో శనివారం మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థికసాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎడపల్లి బాబు మాట్లాడుతూ సేవ చేయాలంటే పదవులు, అధికారాలు అవసరం లేదని, మనసుంటే చాలని అన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా ఇలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు తాను ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మృతుడు లక్ష్మీ నారాయణ కుటుంబానికి ఆయన ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



## సూపర్ ఫైటర్ కప్ కరాటే పోటీలు ప్రారంభం

**10 జిల్లాల విద్యార్థులు హాజరు**

కరీంనగర్,మే 24(వాయిస్ టుడే): నగరంలో నిర్వహించిన 10 జిల్లాల స్థాయి “సూపర్ ఫైటర్ కప్” కరాటే పోటీలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఆత్మరక్షణతో పాటు మానసిక ధైర్యాన్ని కూడా అందిస్తాయని తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పోటీలలో పాల్గొన్న చిన్నారులు మరియు యువ క్రీడాకారులను మేయర్ అభినందించి,విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి కరీంనగర్ నగరానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సురభి వేణుగోపాల్ ,సురభి అన్వేష్, కార్పొరేటర్ చంద్ర, క్రీడాకారులు, తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సంఘటన్ సృజన అభియాన్ ఆశావహులనుండి దరఖాస్తుల స్వీకరణ

కరీంనగర్,మే 24(వాయిస్ టుడే): కాంగ్రెస్ సంఘటన్ సృజన అభియాన్ లో భాగంగా నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ అబ్జర్వర్ జాకీర్ షరీఫ్ విచ్చేసి జిల్లా మరియు నగర చైర్మన్ లుగా ఆశిస్తున్న వారి నుండి అప్లికేషన్ తీసుకొని ఒక్కొకోరితొ వేరువేరుగా మాట్లాడారు. ఈనెల 30 తారీకు వరకు జిల్లా మరియు నగర చైర్మన్ లు వెయ్యటం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ జాకీర్ షరీఫ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్,జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్,నగర చైర్మన్ అహ్మద్ అలీ పాల్గొన్నారు.



## ఇందిరా చౌక్‌లో ఘనంగా టీపీసిసి అధ్యక్షుడి పుట్టినరోజు

**మహేష్ గౌడ్‌పై కుట్రలను తిప్పికొడతాం**

**కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**

**మహేష్ గౌడ్ పై ప్రతిపక్షాల అభాండాల వెనుక భయం కనిపిస్తోంది**

**కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్, మే 24(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రథ సారథి,ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఫహద్ నగరంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ,కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైద్యుల అంజన్ కుమార్,ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,కర్ర రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులుగా,ఒక బలహీన వర్గాలకు చెందిన రైతు బిడ్డగా,టీపీసీసీ అధ్యక్షుని స్థాయి వరకు ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ పై కొంత మంది కుట్రలు చేయాలని చేస్తున్నప్పటికీ , ప్రతిపక్షాలు గత రెండు రోజులుగా మహేష్ కుమార్ గౌడ్ పై అభాండాలు వేయాలని చూడడం పట్ల అది వారిలో ఉన్న భయాన్ని తెలియజేస్తుందని,ఈ పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారికి అండగా నిలబడ్డారు,వారి నాయకత్వంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో మరొక్కసారి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి మేమంతా ఆఫీస్ చేస్తామని తెలియజేస్తూ టీపీసీసీ అధ్యక్షులుగా బి.మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో అత్యంత పటిష్టంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సౌమ్యుడిగా,అందరినీ కలుపుకుపోయే నాయకుడిగా ఆయనకు పేరుందని, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామ్ రెడ్డి రామ్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అహమ్మద్ అలీ,వరాల నర్సింగం, వంగల విద్యాసాగర్,నాగుల సతీష్, మూల రవీందర్ రెడ్డి,మూల జైపాల్, వీర దేవేందర్,వసీం,సరిల్లా రతన్ రాజు,గంగుల దిలీప్,కంకణాల అనిల్,అమీర్,కుంభాల రాజకుమార్, ఇమ్రాన్,సాయిని తిరుపతి,మాజీద్ అలీ ఖాన్,మంద మహేష్, మాదాసు శ్రీనివాస్,గడప శ్రీనివాస్,మాలోతు మహాలక్ష్మి,శిల్ప,స్వప్న శ్రీ,ఇమ్రాన్ గని,పెంట శేఖర్, హాజీ, పాషా, అందే శంకర్ పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు




ఖమ్మం, మే 24( వాయిస్ టుడే ): జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటును కాపాడుకోవాలని నాగరిక వికాస్ కేంద్ర రాష్ట్ర సమన్వయకర్త మహమ్మద్ జునేద్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక జమాతే ఇస్లామి కార్యాలయంలో నాగరికత వికాస్ కేంద్ర ఖమ్మం యూనిట్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ అధ్యక్షతన జరిగిన ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సులు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సై ఆర్ ప్రక్రియలో తమ ఏరియా బిఎల్ఓ తో సంప్రదించి చేసుకొని ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. మరొక అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అబ్దుల్ ఖాలిక్ మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టులో తమ పేరుని గుర్తించి ప్రస్తుత ఓటర్ ఐడి తో బిఎల్ఓ వద్ద ప్రీమ్యాపింగ్ చేసుకొని తమ కుటుంబ సభ్యుల ఓట్లను చేర్చుకోవాలని తెలియజేశారు. ఈ ప్రక్రియ సజావుగా కొనసాగడానికి విద్యావేత్తలు మేధావులు తగిన శ్రద్ధ తీసుకొని ఏ ఒక్క ఓటు డిలీట్ కాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం జమాతే ఇస్లామీ హింద్ బాధ్యులు మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ యూసఫ్ షరీఫ్, సమీ, ఇలియాజ్, అబ్దుల్ రజాక్ పట్టణంలోని యువకులు విద్యావంతులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా జీనియస్ ర్యాంకింగ్ చదరంగం పోటీలు



కరీంనగర్, మే 24(వాయిస్ టుడే):శ్రీ చైతన్య యూత్ క్లబ్ భగత్ నగర్ లో నిర్వహించిన జీనియస్ ర్యాంకింగ్ చెస్ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు(రూరల్) సిఐ ఆర్ కృష్ణ జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య పాల్గొని మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ పిల్లలకు చదరంగంతో మేధాశక్తితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ పిల్లల ప్రతిభను వెలికి తీయడానికే ర్యాంకింగ్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నామని ఈ టోర్నమెంట్ లక్ష్మీనారాయణ సోలార్ ఎంటర్ప్రైజర్ వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, లక్ష్మీనారాయణ సోలార్ ఎంటర్ప్రైజెస్ మేనేజర్ శ్రీనివాస్ ఎండి కుమారస్వామి,చైతన్య యూత్ క్లబ్ సభ్యులు పండుగ నాగరాజు, కరీంనగర్ జిల్లా డెమొక్రటిక్ డెవలప్మెంట్ కార్యదర్శులు కంకటి సృజన్ కుమార్,తాటిపల్లి సతీష్ బాబు,రాకేష్,చీఫ్ ఆర్బిటర్ తరుణ్, అరుణ్,ఆర్బిటర్లు అభిరామ్,నితిన్, రేవిక్,స్వాతి,ప్రభుదేవా,వరుణ్, విశాల్,అజయ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నగరంలో వీధి కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలి

**రోజు త్రాగునీరు సరఫరా చేయాలి**

**సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**




కరీంనగర్,మే 24(వాయిస్ టుడే): నగరంలో వీధి కుక్కల వల్ల చిన్నారులు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే కార్పొరేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అధికారులను కోరారు. సిపిఎం నగర కమిటీ సమావేశంలో గుడికందుల సత్యం మాట్లాడుతూ నగరంలో వీధి కుక్కలు కోతుల బెడద తీవ్రంగా ఉందని, సుభాష్ నగర్,గాంధీ రోడ్, భగత్ నగర్ సప్తగిరి కాలనీ, అంబేద్కర్ నగర్,సాయి నగర్, కలెక్టరేట్ రోడ్ ప్రాంతాలలో వీధి కుక్కలు చిన్నపిల్లల్ని కరుస్తూ మోటార్ వెహికల్ పై వెళు తున్న వారిని వెంబడించి గాయాలు చేస్తున్నాయని అన్నారు. సుప్రీంకోర్టు సైతం వీధి కుక్కలను నివారించాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కరీంనగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటైన పాలకవర్గం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతుందని అన్నారు. పక్కనే లోయర్ మానేరు డ్యాం పెట్టుకొని కరీంనగర్ ప్రజలు నీటి కొరత ఎదుర్కొంటున్నారని అన్నారు. రోజువారీగా నీటి సరఫరా చేయాలని, డివిజన్ ప్రజలకు తెలిసే విధంగా నిర్దిష్టమైన సమయంలో మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. నగరంలో ప్రధానంగా డంపు యార్డ్ సమస్య ఉందని,మేయర్ పీఠం ఇస్తే నెల రోజుల్లో తరలిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చిన మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని అన్నారు.రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు సంవత్సరాల కాలంగా నత్తనడకన సాగుతున్నాయని,రైల్వే గేటు పడడం మూలంగా అంబులెన్సు సైతం ట్రాఫిక్ లో ఇరుక్కుని పేషెంట్లు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటైన పాలకవర్గం ప్రజా సమస్యలపై దృష్టి సారించి నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర కమిటీ సభ్యులు పుల్లెల మల్లయ్య, పున్నం రవి,రోహిత్ పాల్గొన్నారు.

## మండలంలో ధాన్యం కొనుగోళ్ల ఇబ్బందులను పరిష్కరించిన ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం

గంగాధర,మే24(వాయిస్ టుడే):మండలంలోని వరి కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత ఏర్పడి కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు చేరక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం కరీంనగర్ జగిత్యాల హైవే మీదుగా వెళుతున్న లారీలను మంగపేట చెక్ పోస్ట్ వద్ద ఆపి ధాన్యం రవాణాకు సహకరించాలని వారి యజమానులతో మాట్లాడి లారీలను తక్షణమే ఐకెపి కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ఇంకా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని రైతులకు సూచించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**